# వేదాంతశాస్త్రము ఒకటి – మూడవ మాడ్యుల్ – దేవుడు మనలను పోలి ఎలా ఉన్నాడు

## చర్చా ప్రశ్నలు

1. ఈ పాఠములో మీకు బాగా నచ్చిన, లేక మీరు ముఖ్యముగా నేర్చుకొనిన విషయము ఏమిటి? మీకు ఎలాంటి ప్రశ్నలు ఉండినవి?

2. దేవుని స్వభావమును చూచుటకు లేఖనము కళ్ళద్దాల వలె పని చేస్తుంది. దేవుని స్వభావమును వ్యక్తపరచు విషయములో మిమ్మును బాగా ప్రభావితము చేసిన రెండు కథనములను — ఒకటి పాత నిబంధన నుండి, మరొకటి క్రొత్త నిబంధన నుండి — ఎన్నుకోండి. ఈ రెండు కథనములు మిమ్మును ఎక్కువగా ఎందుకు ప్రభావితం చేశాయి?

3. మీకు చాలా ప్రాముఖ్యమైన దేవుని రెండు వ్యాప్తిచెందు గుణములను గుర్తించండి. అవి మీకు ఎందుకు ప్రాముఖ్యమైయున్నవి? అది మిమ్మును ఎలా సవాల్ చేస్తుంది?

4. ఈ పాఠములో గుర్తించబడిన దేవుని వ్యాప్తిచెందు గుణములలో ఒకదానిని గుర్తించండి. బైబిల్ లో యేసు ఈ గుణమును వ్యక్తపరచు లేఖనములను కనుగొనండి. యేసు ఉదాహరణను పరిగణించి, ఈ గుణము మీ జీవితము మరియు పరిచర్యను ప్రభావితము చేయు విధానమును పరిగణించండి. సమయం అనుకూలించిన యెడల ది వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజంలో ఇవ్వబడిన ప్రతి వ్యాప్తి చెందు గుణముతో ఈ అభ్యాసమును పునరావృతం చేయండి.

5. మనమంతా దేవుని స్వరూపమందు సృజింపబడితిమి కాబట్టి, మనం దేవుని తెలుసుకొను వరకు మనలను మనం తెలుసుకోలేమని అతడు వ్రాసిన ది *ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ క్రిస్టియన్ రిలీజియన్*లో జాన్ కెల్విన్ గుర్తించాడు. మీరు దీనికి సమ్మతిస్తారా సమ్మతించరా? మీ జవాబును వివరించండి.

6. ది వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజం వంటి చారిత్రిక పత్రములు మన పరిచర్యలు మరియు ఆరాధన కూడికలలో ఎలాంటి భూమికను పోషించాలి?

7. దేవుని అనుచరులు ఆయన నుండి ఆశించుట సరియైన పనేనా? మీ జవాబును వివరించండి.

8. మన మనస్సులను దేవుని మనస్సుకు అనుగుణంగా, మన చిత్తములను దేవుని చిత్తమునకు అనుగుణంగా, మన నైతిక స్వభావమును దేవుని నైతిక స్వభావమునకు అనుగుణంగా కలిగియుండమని లేఖనము మనకు పిలుపునిస్తుంది. విభిన్నమైన పరిస్థితులలో మనం ఈ విధములుగా దేవుని అనుకరించగల విధానముకు కొన్ని ఉదాహరణలను ఇవ్వండి.

9. మీ సంఘము లేక పరిచర్యలో ప్రజలు దేవుని గురించి ఏ సరికాని ఆకాంక్షలను కలిగియుండుట మీరు చూస్తారు? మీరెలా సహాయం చేయగలరు?

10. ప్రజలు దేవుని స్వరూపమైయున్నారని తెలుసుకొనుట మీ కంటే భిన్నమైనవారి పట్ల, అనగా బిక్షగాళ్ళు, మాదకద్రవ్యాల వ్యసనంలో ఉన్నవారు, పేదవారు, శత్రువులు, ఇతర దేశపు ప్రజలు లేక ఇతర మతముల ప్రజల పట్ల మీ వైఖరిని ఎలా ప్రభావితము చేస్తుంది?

**సమీక్ష వాక్యము:** ప్రాథమిక ప్రణాళికలు: నిరాకరణ మార్గము: ఆయనను సృష్టితో వ్యత్యాసపరచుట ద్వారా ఈ ధోరణి దేవుని గురించిన సత్యములను తెలుపుతుంది. ఈ పద్ధతి ప్రాథమికముగా మన ధ్యాసను దేవుని వ్యాప్తి చెందలేని గుణముల వైపుకు ఆకర్షిస్తుంది. దేవుడు మన కంటే పూర్ణ భిన్నత్వము కలిగి ఎలా ఉన్నాడో గ్రహించకుండా దేవుడు మనలను పోలి ఎలా ఉన్నాడో మనము చూడలేము. కాబట్టి, ఏదో ఒక విధంగా, దేవుని గుణములన్నీ వాస్తవానికి వ్యాప్తిచెందలేనివిగా ఉన్నాయి.

**సందర్భ పరిశీలనలు:** దేవునితో బేరమాడుట.

A. మీరు దేవునితో బేరమాడలేరు.

గ్రీకు పురాణాలలో, ఫేట్స్ దేవుని పోలిన ప్రజలు మరియు వారు ప్రజలను గురించి ముఖ్యముగా వారి మరణమును గురించి విషయములను నిర్ధారించేవారు. అయితే, ఫేట్స్ ను మోసం చేయుట కొన్నిసార్లు సాధ్యమవుతుంది. ఒక పురాణం ప్రకారం, అతని స్నేహితుడైన అద్మేతుస్ నిర్ణిత జీవిత కాలం కంటే ఎక్కువ సమయం జీవించునట్లు అపొల్లో ఫేట్స్ ను మోసం చేశాడు. ఫేట్స్ జీవితమును ఆస్వాదించిన జీవులు కాబట్టి, అపొల్లో వారికి మద్యం పోసి, వారిని మత్తులో పడవేశాడు. వారు మత్తులో

ఉన్నప్పుడు, అద్మేతుస్ స్థానములో ప్రత్యామ్నాయంగా మరొకరి మరణాన్ని వారు అంగీకరించారు.

B. ఇచ్చి పుచ్చుకొను దేవుడు

ఆది. 6:6 మరియు నిర్గమ. 32:14లో ఏదో చేసినందుకు దేవుడు దుఖపడ్డాడని, లేక మనస్సు మార్చుకున్నాడని ఎమి చదివింది. ఆమె ఇలా తలంచినది, "ఓహ్, దేవుడు మన వలెనె మనస్సు మార్చుకుంటాడు. బహుశా నేను సంఘమునకు ఎక్కువ డబ్బు ఇస్తే లేక మరొక త్యాగం చేస్తే నాకు వేరే ఉద్యోగము ఇచ్చునట్లు మనస్సు మార్చుకొనుటకు నేను దేవుని బలవంతం చేయవచ్చు.

**సమీక్ష ప్రశ్నలు:**

1. దేవుడు అనేక విధాలుగా అయన సృష్టిని పోలియున్నాడు. అయితే, ఆయన మనలను పోలియున్న విధానమును ప్రజలు అతిశయపరచుట మరియు అపార్థం చేసుకొనుట సాధారణం. ఉదాహరణకు, ప్రజలను ఎలా బలవంతం చేయాలో వారికి తెలుసు కాబట్టి, అదే విధములుగా దేవుని బలవంతం చేయుటకు ప్రయత్నిస్తారు. అయితే ఆయన మనలను పోలియున్నప్పటికీ, దేవుడు చేయాలని మనం కోరు ఒక పనిని చేయునట్లు ఆయనను మోసం చేయలేము లేక బలవంతం చేయలేము.

2. కొన్ని పనులు చేయట ద్వారా వారు కోరు పనులు దేవుడు చేయునట్లు చేయగలమని భావించు ప్రజలు మీకు తెలుసా? కొన్ని ఉదాహరణలను ఇవ్వండి.

3. వారు కావలసినన్ని మంచి పనులు చేయుట ద్వారా దేవుడు వారిని రక్షించునట్లు మరియు క్షమించునట్లు చేయగలమని తలంచు ప్రజలు మీకు తెలుసా? కొన్ని ఉదాహరణలను ఇవ్వండి.

4. వారు కోరుదానిని ఇచ్చునట్లు మిమ్మును బలవంతం చేయుటకు ప్రయత్నించు ప్రజలకు — మీ పిల్లలు కావచ్చు — మీరు ఎలా స్పందిస్తారు?

5. మీరు దేవుని బలవంతపెట్టగలరు అన్నట్లు నటించు ఉచ్చులో మీరెప్పుడైనా పడ్డారా? కొన్ని ఉదాహరణలను ఇవ్వండి.

## క్రియా అభ్యాసములు

1. ఈ క్రింది ప్రశ్న ఒక అవిశ్వాసిని అడగండి: "ఒకవేళ మీరు ఈ రోజు మరణిస్తే, దేవుడు మిమ్ము్మను 'నేను మిమ్ము్మను పరలోకానికి ఎందుకు అనుమతించాలి?' అని ప్రశ్నిస్తే, మీరెలా స్పందిస్తారు? దేవుని బలవంతము చేయుటకు ప్రయత్నించునట్లు అనిపించు కొన్ని జవాబులను గుర్తించండి. ఆ విధంగా దేవుడు మనలను పోలి లేడని వారికి చెప్పండి. సువార్తలోని శుభ సందేశమును వారికి చెప్పండి.